ఆరోగ్య'యోగ'ంలో భారత్ విశ్వగురువు

- మున్సిపల్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్
- ఘనంగా యోగా దినోత్సవం



యోగా చేస్తున్న సాధకులు



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్



పతంజలి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్



శిల్పారామంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

కడప కల్చరల్ : ఆరోగ్య కవచంగా సమస్త మానవాళికి ఉపయోగపడే యోగా ద్వారా భారత్ విశ్వగురువుగా మారిందని కడప నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మున్సిపల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. లోక సమస్త సుఖినోభవంతు అంటూ మన దేశం ప్రపంచమంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తోందన్నారు. కలెక్టర్ విజయరామరాజు ప్రోత్సాహంతో యోగా దినోత్సవాన్ని వేలాది మందితో నిర్వహించుకుంటున్నామని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. హోమియో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడారు.

యోగా ప్రదర్శన

అనంతరం స్థానిక మిత్ర యోగా సొసైటీ నిర్వాహకులు, ప్రముఖ యోగా థెరపిస్టు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆయన హాజరైన సాధకులతో ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, యోగాసనాలు వేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. కమిషనర్ సూర్యసాయి, స్టెప్ సీఈఓ సాయిగ్రేస్ సాధకులతో కలిసి యోగా ప్రదర్శనలో పాల్గొన్నారు. రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగామ్ అధికారి, స్పోర్ట్స్ అకాడమి విద్యార్థులు, కోచ్‌లు, నెహ్రూ యువకేంద్ర కో ఆర్డినేటర్ మణికంఠ, రిమ్స్, హోమియో కళాశాలల విద్యార్థులు లయన్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సభ్యులు పాల్గొన్నారు.

యోగ సాధనతో శారీరక, మానసిక ఉల్లాసం

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం వ్యాయామవిద్య, క్రీడాశాస్త్రశాఖ విభాగంలో నిర్వహించిన 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వీసీ చింతా సుధాకర్ విచ్చేసి తొలుత యోగ గురువు పతంజలి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాస్, వ్యాయామవిద్య, క్రీడాశాస్త్ర శాఖ విభాగాధిపతి డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు డా. రెడ్డయ్య, డా. వరప్రభాకర్, డా. రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

■ వైవీయూ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో 'వ్యక్తిగత జీవితంలో యోగా పాత్ర'పై ఒక్కరోజు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ వర్చువల్ విధానంలో హాజరై యోగా గురించి వివరించారు.

ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో..

కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో, కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో యోగా డే నిర్వహించారు. రామచంద్ర మిషన్ ప్రతినిధులు గురివిరెడ్డి, రాజేశ్వర్, యోగ గురువు ఆదినారాయణలు యోగ సాధన చేయించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

కడప ఎడ్యుకేషన్ : యోగాతో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత వస్తుందని యోగా గురువులు దరణికుమార్ అన్నారు. బుధవారం కడప నగరశివార్లలోని కేఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎండీ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ఎస్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మను పాలిటెక్నిక్ కళాశాలలో..

కడప నగర శివార్లలోని మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ ముఖ్సిత్‌ఖాన్ మాట్లాడారు.

■ కడప నగర శివార్లలోని కేఓఆర్‌ఎం, శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ గిరిధర్, నాగరాజు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో..

కడప అర్బన్ : యోగా చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని ఇన్‌ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కడపలోని జిల్లా కోర్టు ఆవరణలో యోగా సాధన చేశారు. పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తనువు, మనసుల సం'యోగ'ం

కడప కల్చరల్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా బుధవారం నగరమంతటా పండుగలా నిర్వహించారు. దాదాపు పలు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు తమ సమీపంలోని మైదానాల్లో సామూహికంగా సూర్య నమస్కారాలు, యోగాసనాలు ప్రదర్శించారు. ఉదయం 6.00 గంటల నుంచి యోగా దినోత్సవ ప్రదర్శనల కోసం వెళుతున్న విద్యార్థులతో నగర రోడ్లు కొత్త కళను సంతరించుకున్నాయి.

హౌసింగ్ బోర్డు రామాలయంలో

కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో రామాలయ సేవా సమితి, ఆరోగ్య భారతి సంస్థలు సంయుక్తంగా యోగాదినోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త డి.వెంకటరెడ్డి , ఆరోగ్యభారతి కడప ప్రముఖ్ కృష్ణారెడ్డి యోగాసనాలను వేయించారు.

యోగా గురువు ఆధ్వర్యంలో

నగరానికి చెందిన ప్రముఖ యోగా గురువు అయ్యవారురెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చిన్నచౌకు వైఎస్సార్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యవారురెడ్డి సాధకులతో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు చేయించారు.

ఎల్ఐసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

ఎల్ఐసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక లిటిల్ ఓక్స్ ప్రీ స్కూలు ఆవరణలో ఎల్ఐసీ ఉద్యోగులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ శిక్షకులు మురళీకృష్ణ పాల్గొని యోగాసనాలు వేయించారు. ఎల్ఐసీ మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో

స్థానిక శిల్పారామంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ గీతా బెహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగా వల్ల శారీరక, మానసిక ఆనందంతోపాటు జీవితంలో సంపూర్ణ సుఖ శాంతులు లభిస్తాయన్నారు.

విశ్వాత్మ ఆధ్వర్యంలో

విశ్వాత్మ పిరమిడ్ స్పిర్చ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో కడప పోలీసు పిరిమిడ్ ధ్యాన కేంద్రంలోనూ, శ్రీనివాస ఇంజనీరింగ్, పార్మసీ కళాశాలల్లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన గురువులు డాక్టర్ ఊర్మిళాదేవి, జీవీ శేషారెడ్డి ధ్యానులతో ప్రాణాయామం, సూర్య నమస్కారాలు తదితర ఆసనాలు చేయించారు.



ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో...



కేఎస్‌ఆర్‌ఎంలో యోగా చేస్తున్న విద్యార్థులు



కోదండ రామాలయంలో యోగాసనాలు ఆచరిస్తున్న సాధకులు



యోగా చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

క్లుప్తంగా

రేపు జాబ్‌మేళా

కడప కోటిరెడ్డిసర్కిల్ : జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న తమ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ రెప్రజెంటేటివ్, నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టులో లోడింగ్, అన్‌లోడింగ్ క్లర్క్స్, వాహనాల నిర్వహణలో సూపర్‌వైజర్ ఉద్యోగానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్, డిగ్రీ చదివి 19 నంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి అర్హతను బట్టి రూ. 8000–12000 వరకు వేతనం ఉంటుందని, అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఫొటోలు తీసుకుని ఉదయం 10 గంటలకు రావాలన్నారు. ఆసక్తిగల పురుష అభ్యర్థులు ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జీతాలను ఆలస్యం చేయొద్దు

కడప ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులు సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం కాకుండా చూడాలని జిల్లా ఉప ఖజానా శాఖ అధికారి వెంకటేశ్వర్లును యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు కోరారు. ఈ విషయమై బుధవారం ఆయనను తమ కార్యాలయంలో కలిసి వినతిపత్రమిచ్చారు. యూటీఎఫ్ నాయకులు సిద్దయ్య, కిరణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా ఎంపికలు



పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ షర్మిలారాణి

చెన్నూరు : కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడా ఎంపికలు బుధవారం మండల విద్యా శాఖధికారి షర్మిలా రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ విచ్చేసి మాట్లాడారు. ఈ ఎంపిక కార్యక్రమంలో 4వ తరగతి విభాగంలో మద్దెల లోహిత, పైడి కాల్వ శ్రావణ్, మొపూరి వెంకట్, నవీన్‌లు ఎంపిక కాగా 5వ తరగతి విభాగంలో ఊటుకూరు అక్షిత, బూసగాని నాగమునీశ్వర్, ఓంకార్‌లు ఎంపికయ్యారు. ఈ క్రీడలకు కో ఆర్డినేటర్లుగా రామనపల్లి, చెన్నూరు కొండపేట పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు వ్యవహరించారు. కార్యక్రమంలో కొండపేట సర్పంచ్ తుంగా చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ నాగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు

అట్లూరు : మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో మండలస్థాయి క్రీడా పోటీలు బుధవారం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి విలియంరాజు తెలిపారు. మండల పరిధిలోని పలు పాఠశాలల నుంచి ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను నియోజకవర్గ పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా నిర్వహించి అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఖాదర్‌వల్లి, కేజీబీవీ ఎస్ఓ ఫణిశ్రీ,, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

దువ్వూరు : మండల పరిధిలోని గొల్లపల్లె గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు అమ్మా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, అట్టలు అందించారు. ఈ సందర్భంగా అమ్మా సేవా సమితి అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ తమ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విద్యార్థులకు విద్యాసామగ్రిని అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయుడు ఎల్‌కే సుభాని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని స్త్రీశక్తి భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశంలో అధికారులు, అన్ని వార్డుల కౌన్సిలర్లు పాల్గొనాలని ఆయన కోరారు.

పనుల్లో అవినీతి లేకుండా చూడాలి

పోరుమామిళ్ల : ఉపాధి పనుల్లో అవకతవకలు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అందరూ పనిచేయాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి రాష్ట్ర సలహాదారు నాగార్జున రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంటు, టెక్నికల్ అసిస్టెంట్లుతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అనంతరం రంగసముద్రం -1 సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



మున్సిపల్ హైస్కూల్‌లోరికార్డులను తనిఖీ చేస్తున్న నగరపాలక కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప ఎడ్యుకేషన్ : విద్యా అకడమిక్ క్యాలెండర్‌ను ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పాటించాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని నగరపాలక కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. బుధవారం నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హెచ్‌ఎం నాగమణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల వసతులను సమకూర్చిందన్నారు. ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గతేడాది పది ఫలితాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులను దత్తత తీసుకుని వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. మనబడి నాడు నేడు, జగనన్న విద్యాకానుక బయోమెట్రిక్, ఉపాధ్యాయ, విద్యార్థులు హాజరు, జగనన్న గోరుముద్ద, టాయిలెట్స్ నిర్వహణ తదితర అంశాల్లో ఉపాధ్యాయులు హెచ్‌ఎంకు సహకరించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల డిప్యుటేషన్ ఉపసంహరించుకోవాలి



కలెక్టర్‌కు వినతిపత్రమిస్తున్న ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ నాయకులు

కడప సెవెన్‌రోడ్స్ : పనితీరు సరిగా లేదంటూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 63 మంది ఏఎన్‌ఎంలను డిప్యుటేషన్‌పై దూర ప్రాంతాలకు బదిలీ చేయడాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, రవికుమార్ కోరారు. బుధవారం వారు కలెక్టర్ విజయరామరాజును కలిసి వినతిపత్రమిచ్చారు. వీరపునాయునిపల్లెలో పని చేస్తున్న రెండవ ఏఎన్‌ఎం గీతపై దుర్భాషలాడిన అక్కడి వైద్యాధికారిపై చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన కలెక్టర్ చాలా తక్కువ ఫెర్మామెన్స్ ఉన్న ఏఎన్‌ఎంలను కొద్దికాలం దూర ప్రాంతాల్లో ఉంచి మిగతా వారిని వారివారి ప్రాంతాలకు బదిలీ చేస్తామన్నారు. వీఎన్ పల్లె వైద్యాధికారిపై విచారణ పూర్తి చేసి త్వరలో చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఎన్జీఓ అసోసియేషన్ నగర అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రాఘవరెడ్డి

వల్లూరు : ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను అందుకోవడానికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. మండలంలోని గంగాయపల్లెలో వున్న ఏపీ మోడల్ స్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించి జగనన్న విద్యా కానుక పంపిణీ గురించి, వాటి నాణ్యత గురించి చర్చించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డుల పనితీరును పరిశీలించి, ఉపాధ్యాయులతో వాటి ఉపయోగాలను గురించి ఆరా తీశారు. బాలికల వసతి గృహంలో అడ్మిషన్ల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులతో ఆయన మాట్లాడారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు గట్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు

మైదుకూరు : మైదుకూరు మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో బుధవారం హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఆరుగురు విజేతలు నిలిచారు. భారతీయ రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఆర్థిక నిర్వహణపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో మైదుకూరు జెడ్పీ హైస్కూల్ (బాలురు) విద్యార్థులు రోహిత్ కుమార్, యాసిన్‌లు మొదటి బహుమతి గెలుచుకున్నారు. శెట్టివారి పల్లె హైస్కూల్ విద్యార్థులు అపర్ణ, ఉదయశ్రీ రెండో బహుమతిని, మైదుకూరు జెడ్పీ హైస్కూల్ (గరల్స్) విద్యార్థులు వెంకట శ్రావణిధనలక్ష్మి రాయల్, చంద్రలీల మూడో బహుమతిని అందుకున్నారు. మిగిలిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు.

కార్యక్రమంలో ఎంఈఓ పద్మలత, ఎంఈఓ-2 బి.నరహరిశర్మ, యూనియన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డే పాఠ్య పుస్తకాలు సరఫరా చేయాలి

కడప ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంటర్‌బోర్డే పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రచార ఆర్భాటంలో ఉన్నంత శ్రద్ధ ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇచ్చే విషయంలో లేదన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం లేదని, విద్యార్థులే మార్కెట్‌లో పుస్తకాలను కొనుగోలు చేసుకోవాలని ఇంటర్ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిందన్నారు. మార్కెట్‌లో ఇంటర్‌కు సంబంధించిన పుస్తకాలు, నోట్‌బుక్స్‌ను కోనాలంటే 3 వేలకుపైగా అవుతుందని దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇది భారంగా మారనుందన్నారు. నగర నాయకులు బాలు, గంగాధర్, ప్రవీణ్, శ్రీనివాసులరెడ్డి, గౌస్, బాబాపకృద్దీన్, బాస్కర్, రాహుల్, లక్ష్మి నరసింహా పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం



వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : స్థానిక సీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం అని స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సుదీర్ఘ కాలంగా మంచి వైద్య సేవలు అందిస్తున్న డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ శేఖర్, 7 మంది స్టాఫ్ నర్సులు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. బుధవారం ఆయన బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బందిని శాలువ కప్పి, పూలమాలలతో సత్కరించి మాట్లాడారు. కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేసారన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ సేవలు అందించి వారి మన్ననలు పొంది కమలాపురం ఆసుపత్రికి వన్నె తెచ్చారని వారి సేవలను కొనియాడారు. అక్కడ కూడా ఇలాంటి సేవలే అందించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



అదనపు విద్యాశాఖాధికారికి డైరీని అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

చాపాడు : మండలంలోని ఉపాధ్యాయుల సరీస్సుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్‌సుందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల విద్యా.శాఖాదికారి రవిశంకర్‌తో పాటు నూతనంగా నియమితులైన అదనపు మండల విద్యా శాఖాధికారి వంశీకృష్ణను బుధవారం ఏపీటీఎఫ్ నాయకులు కలసి డైరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులైన ఆయా గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

23న రౌండ్ టేబుల్ సమావేశం

ప్రొద్దుటూరు : విద్యుత్ చార్జీల పెంపుపై పెన్నా నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఈనెల 23న ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య తెలిపారు. బుధవారం ఆయన సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచుతున్నాయన్నారు. వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు, స్లాబ్ సిస్టం పేరుతో వ్యాపార, వాణిజ్య వర్గాల వారిని దోపిడీ చేస్తున్న పాలకుల తీరును నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాన్ని వామపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కూడిన అఖిలపక్షం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు వై.హరి పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

వల్లూరు : మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా వున్న సీట్లలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించి మెరిట్ కమ్ రోస్టర్ ప్రకార్ సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

పబ్లిక్ నోటీసు

మా కక్షిదారుడైన M/s నత్యాగ్రీన్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన భవనాశి సత్యనారాయణ గారు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ మేరకు ఇచ్చు పబ్లిక్ నోటీసు ఏమనగా!

క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మా కక్షిదారుడు 14-2-2008వ తేదిన అగ్రిమెంట్ ద్వారా విక్రయించుకుని అప్పటి నుంచి అనుభవములో ఉంటున్నాడు. నిమ్మ కాయల లక్ష్మీనారాయణ రెడ్డి అను అతను దొంగ పత్రాలను సృష్టించుకుని రాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావా పెండింగులో ఉండగానే సదరు లక్ష్మీనారాయణ రెడ్డి హక్కు లేకున్నను షెడ్యూలు దాఖలా ఆస్థిని ఇతరులకు అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నారని తెలిసినది. క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని లక్ష్మీనారాయణ రెడ్డి ద్వారా ఎవరైనా క్రయ విక్రయాలు జరిపిన ఎడల అవి చెల్ల నేరవు. అలా జరిపిన క్రయ విక్రయాలపై మాకక్షిదారుడు తీసుకోబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

షెడ్యూలు

కడప డిస్ట్రిక్టు, కడప సబ్ డిస్ట్రిక్టు,, గోటూరు గ్రామ పొలం సర్వే నెం: 581-3 Ac. 0.56 సెంట్లు

హద్దులు :- తూర్పు: రోడ్డు

పడమర: చంద్రమౌళి రాజు గారి భూమి

ఉత్తరం : సత్యనారాయణ గారి భూమి

దక్షిణం: టి.గంగన్న గారి భూమి

సం/- యం. నాగిరెడ్డి, న్యాయవాది, కడప